శ్రీమతే రామానుజాయనమ:

జై శ్రీమన్నారాయణ! జై గోవింద !

శ్రీ వైష్ణవ సేవా సంఘం : సత్తుపల్లి

శ్రీ వైష్ణవ శ్రాద్ధ ప్రయోగము

బ్రహ్మార్పణ విధానము -సంకల్ప శ్రాద్ధము

శ్రాద్ధారంభ: :

(కర్త తూర్పు ముఖముగా కూర్చుండవలెను)

గమనిక:

1) ముగ్గురు స్వాములు భోక్తలుగా దొరికినట్లయితే వారు, వరుసగా

ఎ) విశ్వేదేవరల స్థానం (తూర్పుముఖం) బి) పితృ స్థానము (ఉత్తర ముఖం)

సి) విష్ణు స్థానం (సర్వోతోముఖ : - తూర్పు లేక పడమర ముఖం శ్రేష్టం)

2) ఇద్దరు స్వాములే దొరికితే :

ఎ) విశ్వేదేవరల స్థానం బి) పితృస్థానం గా ఉంచవలయును

3) ఒక్కరే లభించినట్లయితే ఎ) పితృ స్థానం గా నియమించాలి

4) పవిత్రాన్ని (3) దర్భలతో చేయవలయును

5) కూర్చను మాసికానికి (5) దర్భలతోను, తిర్వధ్యయమునకు (7) దర్భలతోను చేయవలయును

6) అరటి ఆకులు శ్రేష్టం లేని యెడల కుట్టుడాకులు వాడవలెను మర్రి ఆకులతో కుట్టిన విస్తర్లు పనికిరావు.

హరి: ఓమ్ - ఆచమ్య :1) ఓం అచ్యుతాయనమ: 2) ఓం అనంతాయ నమ:

3) ఓం గోవిందాయనమ:(చేతిని కడుక్కోవలయును) 4) ఓం కేశవాయనమ:

5) ఓం నారాయణాయనమ: 6) ఓం మాధవాయనమ: 7) ఓం గోవిందాయనమ:

8) ఓం విష్ణవేనమ: 9) ఓం మధుసూధనాయనమ: 10) ఓం త్రివిక్రమాయనమ:

11) ఓం వామనాయనమ: 12)ఓం శ్రీధరాయనమ: 13) ఓం హృషీకేశాయనమ:

14) ఓం పద్మనాభాయ నమ: 15) ఓం దామోదరాయ నమ: 16) ఓం సంకర్షణాయ నమ:

17) ఓం వాసుదేవాయ నమ: 18) ఓం ప్రద్యుమ్నాయ నమ: 19) ఓం అనిరుద్ధాయ నమ:

20) ఓం పురుషోత్తమాయనమ: 21) ఓం అధోక్షజాయ నమ: 22) ఓం నారసింహాయ నమ:

23) ఓం అచ్యుతాయనమ: 24) ఓం జనార్ధనాయ నమ: 25) ఓం ఉపేంద్రాయ నమ:

26) ఓం హరయే నమ: 27) ఓం శ్రీ కృష్ణాయ నమ:

ఓం ఉత్తిష్టంతు భూత పిశాచా : ఏతే భూమి భారకా : । ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ।

(కర్త అక్షతలు వానన చూసి వెనక భాగమున వేసుకొని ప్రాణాయామం చేయాలి.)

(ఓమ్ భూ: ఓం భువ: ఓగ్ం సువ:

ఓం మహ: ఓం జన: ఓం తప: ఓగ్ం సత్యం

ఓమ్ తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య

ధీమహి ధియో యోన: ప్రచోదయాత్ ।

ఓ మాపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ-భూర్భువ స్సువరోమ్॥)

ప్రాచీనావీతి :-

శ్రీ గోవింద ! గోవింద । గోవింద । శ్రీ మహవిష్ణోరాజ్ఞయా ప్రవర్త మానస్య అద్య బ్రహ్మణ: ద్వితీయ పరార్ధే శ్రీ శ్వేత వరాహ కల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరో: దక్షిణ దిగ్భాగే శ్రీరంగస్య ఉత్తర దిక్ప్రదేశ, కృష్ణా గోదావర్యో: మధ్యప్రదేశే అస్మిన్ స్వ / వసతి గృహే, భగవత్ భాగవతాచార్య సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే శ్రీ ..... నామ సంవత్సరే ..... ఆయనే.....ఋతౌ..... మాసే ..... పక్షే ..... తిథౌ ..... వాసరే శ్రీ విష్ణు వాసరే, శ్రీ విష్ణు నక్షత్రే, శ్రీ విష్ణు యోగే, శ్రీ విష్ణు కరణే ఏవంగుణ విశేషణ విశిష్టాయాం పుణ్యతిథౌ ॥

(యజమాని అన్మత్ అని అనుకొనవలయును.)

అస్మత్ పితు: / మాతు: ..... గోత్రస్య ..... శర్మణ: వసురూపస్య ప్రాతి సంవత్సరీక । మృతా హాభ్యాన్న శ్రాద్ధే । దేశకాలయో: పదార్థానాం । దేహేంద్రియాది । గృహ భూ భాండ ఆత్మ ద్రవ్య స్థల, శరీర శుద్యర్థం ఆదౌ ప్రాయశ్చిత్త, సూక్త మంత్ర పఠనం కరిష్యే ॥

(నువ్వులు, నీళ్ళు బొటనవేలి ద్వారా పళ్ళెరములో వదల వలయును.)

సవ్యము:-

' సవ్యేన యవోదక మహం కరిష్యే (అక్షతలు, నీళ్ళు పళ్ళెరములో వదలవలయును). స్వాములు ' కురుష్వ' అనాలి.

'తదంగత్వేన పవిత్రం దృత్వా (పవిత్రాన్ని నీటితో తడిపి స్వాములకు తాకించి ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ ధరించాలి.)

మం॥ ఓం పవిత్రవంత: పరివాజమాసతే పితైషాం ప్రత్నో

అభిరక్షతి వ్రతం మహస్సముద్రం, వరుణస్తిరోదధే,

ధీరాఇచ్ఛే కృద్ధరుణేష్వారభం, పవిత్రంతే వితతం

బ్రహ్మణస్పతే ప్రభుర్గాత్రాణి పర్యేషి విశ్వత: అతస్తత

నూర్నత దామో అశృతే శృతాస ఇద్వహస్త స్సమాశత

(ఈ దిగువ మంత్రమును చదువుతూ నియంత్రణ స్వాములను దేవతా స్వరూపములుగా ధ్యానించవలయును) .

శ్లో॥ దేవతాభ్య: పితృభ్యశ్చ, మహా యోగిభ్య ఏవచ

నమస్వధాయై, స్వాహాయై నిత్య మేవనమోనమ:

ఈ శాన: పితృరూపేణ, మహదేవో మహేశ్వర:

ప్రియతాం, భగవానీశ: పరమాత్మా సదాహరి:

పునరాచమ్య (ఓం అచ్యుతాయనమ: ..... ఓం శ్రీ కృష్ణాయనమ:)

ప్రాణానాయమ్య । (ఓం భూ: ..... భూర్భువస్సువరోమ్ ।)

"శ్రాద్ధాంగత్వేన సంకల్ప తీర్థ పాత్ర పూజాంచ కరిష్యే" ।

(కలశ పాత్ర చుట్టూ పసుపు రాసి గంధముతో అలంకరించాలి.)

మం॥ ఇమం మే గంగేయమునే సరస్వతి శుతు ద్రిస్తోమగ్ం-సచతాపరుష్ణియా । అసిక్న్యియా మరుద్వృధే వితస్త యాశీకీయే శృణుహ్య సుషోమయా గంధద్వారాన్ । దురాధర్షాన్ న్నిత్య పుష్టాం కరీషిణీం, ఈశ్వరీగ్ం సర్వభూతానాం । తామిహోపహ్వయే శ్రియం॥

(గంధమును కలశములో వేయవలయును.)

మం॥ యవోసి ధాన్యరాజోవా, వారుణో మధుసంయుత:, । నిర్ణోసి సర్వపాపానాం, పవిత్ర మృషిభిస్మృతం ।

(అక్షతలు కలశములో వేయవలయును.)

ప్రాచీనావీతి :-

మం॥ తిలోసి సోమదేవత్యో, గోసవోదేవ నిర్మిత: ప్రత్నవద్భి: ప్రత్నస్వథ ఏహి॥

(తిలలు కలశములో వేయవలెను)

ఉపవీతి (నవ్యము):-

మం॥ కాండాత్కాండా త్ప్రరోహంతి పరుష: పరుష: పరి॥

ఏవానో దూర్వే ప్రతను సహస్రేణ శతేనచ॥

యా శతేన ప్రతనోషి, సహస్రేణ విరోహసి

తస్యాస్తే, దేవీష్టకే, విధేమ, హవిషావయం॥

((3) దర్భలను కలశం అంచునకు త్రుంచి కలశములో వేయవలయును. తదుపరి (3) నాణెములను కలశము అంచునకు తాకించి కలశములో వేయవలయును.)

కలశాన్ని కుడి తొడపై పెట్టుకొని దానిపై కుడిచేతిని బోర్లించి దిగువ మంత్రమును పఠించవలయును.

(మానసికములలో చదువరాదు.)

మం॥ కూష్మాండైర్ఘృహు యా ద్యోపూత ఇవమన్యేత యధాస్తేనో యథా భ్రూణ । హైవ మేషభవతి యోయోనౌ॥ రేతప్సించతి యదర్వాచీనమేనో భ్రూణహత్యా । యాస్తస్మాన్ముచ్యతే యావదేనో దీక్షాముపైతి దీక్షిత ఏతైస్సతతి జుహోతి! సంవత్సరం దీక్షితో భవతి యోమాసస్స సంవత్సర సంవత్సరా దేవాత్మానాం పునీతే । మాసం దీక్షితోభవతి । యోమాసస్స సంవత్సర । సంవత్సరా దేవాత్మానాం । పునీతే । చతుర్విగుంశతిగుం, రాత్రీర్దీక్షితో భవతి । చతుర్విగుం శతిరర్ధమాసా । సంవదత్సర సంవత్సరా దేవాత్మానాం పునీతే । ద్వాదశ రాత్రీర్ధిక్షితో భవతి । ద్వాదశమాసా సంవత్సర సంవత్సరా దేవాత్మానాం పునీతే । షడ్రాత్రీరీక్షితో ! భవతి షడ్వారుతవ సంవత్సర సంవత్సరా దేవాత్మానాం పునీతే । త్రిస్రో । రాత్రీరీక్షితో భవతి । త్రిపదా గాయత్రీ గాయత్రియా, ఏవాత్మానాం పునీతే । సమాగుం, సమశ్నీయా న్నస్తియ, ముపే యాన్నోపర్యాసీత జుగుప్సేతా । నృతాత్పయో, బ్రాహ్మణస్య

వ్రతం యవాగుం రాజన్య స్సామీక్షా వైశ్య। స్వాథోసామ్యే హ్యధ్వర ఏత ద్వ్రతం, బ్రూయాద్యది మన్యేతో పదస్వామీత్యో। ధనం ధానాస్సక్తూన్ ఘృతమిత్యను వ్రతయే దాత్మనో నుపదాసాయ ॥

(ఈ క్రింది మంత్రం పూర్తి అగువరకు కలశములోని తీర్థమును గ్లాసులో పోసుకొని కర్త కూర్చతో మార్జన చేసుకొనవలయును).

మం॥ శూచీవో హవ్యా మరుత శ్శుచీనాగుం శుచిగుంహినో, మ్యధ్వరగుం శుచిభ్యః। ఋతేన సత్యమృతసాప ఆయన్ శుచి జన్మాన, శ్శుచయ: పావకా: । అగ్నిశ్శుచి వ్రత తమశ్శుచిర్విప్ర శ్శుచి: కవి: శుచిరోచత ఆహుత: । ఉదగ్నేశుచయస్తవ శు క్రాభ్రా జంత ఈరతే తవజ్యోతీగుం ష్యర్చయ: । ఏతోన్వింద్రంస్తవామ శుద్ధం, శుద్ధేన సామ్నా శుద్ధె రుక్థైర్వా వృధ్వాంసం । శుద్ధ ఆశీర్వాం మమత్తు ఇంద్ర శుద్ధోన ఆగహి శుద్ధ శుద్ధా భీరూతభి: శుద్ధోర్ధయిం నిధారయ శుద్ధో మమధ్విస్సోమ్య: ఇంద్ర శుద్ధో హినొరయిం । శుద్ధో రత్నాని దాశుషే, శుద్ధో వృత్రాణి జిఘ్నసే శుద్ధో వాజగుం నిశిససి । బ్రాహ్మణే ష్వమృత గుమ్హితం॥

(గ్లాసులో మిగిలిన తీర్థమును తీసివేసి, మరల గ్లాసులో కొద్దిగా తీర్థమును గ్రహించవలయును. ఇప్పుడు క్రింది మంత్రముతో స్వాములు కూర్చతో కర్తను ప్రోక్షించవలయును.)

మం॥ యేనదేవా: పవిత్రేణ ఆత్మానం పునతే సదాతేన సహస్రధారేణ పావమాన్య: । పునంతుమా ప్రాజాపత్యం పవిత్రం, శతోద్యామగుమ్ హిరణ్మయిం తేన ।బ్రహ్మవిదో వయం పూతం బ్రహ్మపునీమహే ఇంద్రస్సునీతే, స్సహ ।మాపునాతు, సోమస్వస్త్యా వరుణస్సమీచ్యా యమోరాజా, ప్రమృణాభి: । పునాతుమా జాతవేదా మార్జయంత్యా పునాతు॥

(గ్లాసులో మిగిలిన తీర్థమును క్రింది శ్లోకాన్ని పఠిస్తూ కూర్చున్న ప్రదేశమున నాల్గు దిక్కులా చల్లవలయును. తూ-ప-ఉ-ద)

శ్లోకం॥ అపవిత్ర: పవిత్రోవా సర్వావస్థాంగతోపివా ।

యస్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచి: ॥

'ఈ దిగువ మంత్రాన్ని పఠిస్తూ బియ్యం, తిలలు .... లతో కూడిన విస్తరిని, కలశపాత్రని తీసుకొని నియంత్రణ స్వాముల చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ చేయవలయును.'

శ్లో॥ సమస్త సంపత్సమవాప్తి హేతవ: సముద్ధితాపత్కుల, ధూమకేతవ: ।

అపార సంసార సముద్ర సేతవ: పునంతు, త్వాం(మాం) బ్రాహ్మణ పాదపాంసవ:

శ్లో॥ ఆపద్వనద్భాంత సహస్ర భానవ: సమీహితార్థార్పణ, కామధేనవ:

సమస్త తీర్థాంబు, పవిత్ర మూర్తయే, రక్షంతుత్వాం, బ్రాహ్మణ పాదసాంసవ:

శ్లో॥ విప్రాఘ దర్శనాక్షిప్రం, క్షీయంతే, పాపరాశయ:

వందనాన్మంగళావాప్తి, రర్చనా దచ్యుతంపదం,

ఆధివ్యాధి హరస్మ్యాణాం, మృత్యు దారిద్ర్యనాశనం

శ్రీ పుష్టికీర్తినం వందే విప్రశ్రీ పాదపంకజం,

మం॥ యావతీర్వై దేవతాస్తాస్సర్వా, వేదవిది బ్రాహ్మణే వసంతి, తస్మాద్బ్రాహ్మణేభ్యో। వేదవిద్భ్యో, దివే దివే సమస్కుర్యాన్నమస్కీలం కీర్తయే దేవా ఏవదేవతా: ప్రీణాతి॥

ప్రాచీనావీతి: –

అస్య యజమానస్య పితు: / మాతు: ..... గోత్రస్య ..... శర్మణ: వసురూపస్య ప్రాతి సంవత్సరీక మృతాహాఖ్యన్న శ్రాద్ధం కర్తుం తవాధికార సంపదస్తు। కాలస్య ముఖ్య కాలోస్తు। ఇతి భవంతో బ్రువంతు.

స్వాములు 'కర్తుం తవాధికార సంపదస్తు' అనాలి.

ఉపవీతి: –

పునరాచమ్య। (ఓం అచ్యుతాయనమ: ..... ఓం శ్రీకృష్ణాయనమ:) ప్రాణానాయమ్య। (ఓం భూ: ..... భూర్భువస్సువ రోమ్) ఏవంగుణ విశేషణ విశిష్టాయాం పుణ్యతిథౌ।

ప్రాచీనావీతి: –

అస్మత్ పితు: / మాతు: ..... గోత్రస్య ..... శర్మణ: వసురూపస్య ప్రాతి సంవత్సరీక మృతాహాఖ్యన్న శ్రాద్ధే అస్మత్ పిత్రు పితామహా ప్రపితామహానాం (స్త్రీ అయితే అస్మత్ మాతృ పితామహి ప్రపితామహీనాం – ముగ్గురి పేర్లు చెప్పాలి) వాసుదేవ। సంకర్షణ। ప్రద్యుమ్న। స్వరూపాణాం।

ఉపవీతి: –

పురూర వార్ధవ సంజ్ఞికానాం, విశ్వేషాం దేవానాంచ, శ్రాద్ధ సంరక్షక శ్రీమహావిష్ణోశ్చ,

ప్రాచీనావీతి: –

యజమానస్య పితు: (మాతు:) ..... గోత్రస్య .....శర్మణ: వసురూపస్య ప్రాతి సంవత్సరీక మృతాహాఖ్యన్న శ్రాద్ధే, అన్నేన / హవిషా / సంకల్ప విధానేన / బ్రహ్మార్పణ విధానేన / లేక పార్వణ విధానేన / యుష్మ దనుజ్ఞయా యుగపత్ సదైవం అద్య కరిష్యే।

(నువ్వులు, నీళ్ళు బ్రొటనవేలి ద్వారా పళ్ళెరములో వదలవలయును.)

స్వాములు – ' కురుష్వ ' అనాలి.

ఉపవీతి: –

శ్రాద్ధ సంరక్షక శ్రీ మహా విష్ణోశ్చ ఆవాహనాది అర్చనం కరిష్యే। దర్భను తీసుకొని కలశ అంచుకు తుంచి కలశములో వేసి ఉదకమును ముట్టుకోవలయును.

స్వాములు ' కురుష్వ ' అనాలి.

విశ్వేదేవులకు, అనగా మొదటి స్వామికి, రెండు క్షణములు (దర్భలు) చేతికిచ్చి అక్షతలు శిరస్సుపై చల్లి అస్మత్ పితు: (మాతు:) ..... గోత్రస్య ..... శర్మణ: సంకల్పశ్రాద్ధే ప్రురూర వార్ధవ, సంజ్ఞికానాం, విశ్వేషాం దేవానాం స్థానే ఆవాహనీయార్థే క్షణం దత్వా। భవద్భిక్షణ:। ప్రసాద:। కరణీయ:

స్వామి, ' అస్తు కరణీయ: ' అనాలి

ప్రాచీనావీతి: -

యజమానస్య, (కర్తలు 'అస్మత్' అనుకోవాలి) పితు: / పితామహా / ప్రపితా మహానాం ..... గోత్రస్య (ముగ్గురిపేర్లు చదవాలి) వాసుదేవ । సంకర్షణ । ప్రద్యుమ్న । స్వరూపాణాం స్థానే ఆవాహనీయార్థే । క్షణం దత్వా । భవద్భిక్షణ: । ప్రసాద: । కరణీయ: (నువ్వులు రెండవ స్వామి పాదముల వద్ద ఉంచి (3) దర్భలు స్వామి చేతి కీయవలెను.)

స్వామి ' అస్తుకరణీయ: ' అనాలి.

ఉపవీతి: -

మూడవ స్వామికి అక్షతలు శిరస్సుపై చల్లి (1) దర్భ చేతికిస్తూ యజమానస్య (కర్తలు, ' అస్మత్ ' అనుకోవాలి) పితు: .....గోత్రస్య ..... శర్మణ: సంకల్ప శ్రాద్ధే శ్రాద్ధ సంరక్షక శ్రీ మహావిష్ణోస్థానే ఆవాహనీయార్థే క్షణం దత్వా । భవద్భిక్షణ: । ప్రసాద: । కరణీయ: ।

స్వామి ' అస్తుకరణీయ ' అనాలి.

కర్త, లేచి నిలబడి ముగ్గురు స్వాములకి చేతులు జోడించి నమస్కరిస్తూ, దిగువ శ్లోకాన్ని పఠించవలెను.

శో॥ "అక్రోధనై: శౌచపరై: స్సతతం సత్యవాదిభి:
భవితవ్యం భవద్భిశ్చ (త్వయాచ) మయాచ శ్రాద్ధ కర్మణి,
మంత్ర మధ్యే క్రియామధ్యే విష్ణో: స్మరణ పూర్వకం
యత్కించిత్ కురుతే కర్మ । తత్కోటి గుణితం భవేత్ విష్ణుర్ విష్ణుర్విష్ణు:"

(కలశములోని తీర్థమును ఒక గ్లాసులో కొంచెం తీసి నాణెములను, తిలలు, దర్భలు, యవలు (బియ్యం), పసుపు, గంధం, నెయ్యి అన్నీ చిన్న ఆకులో తీసి పక్క నుంచవలెను. విస్తరిని, కలశమును తీసుకొని పాద ప్రక్షాళనకు బయటకు రావలయును.

పాద ప్రక్షాళన: - నవ్యం:

కర్త తూర్పు ముఖముగా కూర్చొని గోమయము లేదా పసుపుతో ఉత్తర భాగమున దేవ పాద్య స్థానమున చతురస్ర మండలం చేయవలయును.

అర్చన: దేవ పాద్య స్థానే అస్మత్ పితు: ..... గోత్రస్య ..... శర్మణ: సంకల్ప శ్రార్థే అర్చనం నమ::, ఇదమాసనం, సుఖాసనం. (2) దర్భలు, అక్షతలు వేయాలి. పాద్యస్థానే అయం గంధ: (గంధం ఉంచాలి). అయం అక్షత: అయం కుశ: (తూర్పు ముఖములో దర్భ చివర ఉండేటట్లు తూర్పు పడమరలుగా దర్భ ఉంచాలి).

పుష్పార్థే అయం అక్షత: (పుష్పంకాని అక్షతలు గాని వేయాలి.) అయం కుశ: సకలారాధనై: స్పర్చితమస్తు (అక్షతలు, దర్భ అరచేతి ద్వారా నీళ్ళతో వదలాలి).

కర్త, చేతిని కదుక్కొనవలయును.

ప్రాచీనావీతి:-

దక్షిణే పితృ పాద్య స్థానే వర్తులాకార మండలము కృత్వా। పాద్యస్థానే అస్మత్ పితు:, పితామహా, ప్రపితామహానాం (ముగ్గురి పేర్లు) వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న స్వరూపాణాం అర్చనం నమ:

అర్చన:- ఇదమాసనం సుఖాసనం. (3) దర్భలు, తిలలు వేయవలయును. పాద్యస్థానే అయం గంధ:, పుష్పార్థే ఇమే తిలా: అయం కుశ:, సకలారాధనై: స్వర్చితమస్తు (తిలలు, (3) దర్భలు బొటనవేలి ద్వారా నీటితో వదల వలెను). కర్త, చేతిని కదుక్కోవాలి.

ఉపవీతి(సవ్యం):-

మరల, చతురస్ర మండలం వద్ద పూజ చేయవలయును.

అర్చన:- ఉత్తరే, దేవ పాద్యస్థానే, అస్మత్ పితు: ..... గోత్రస్య ..... శర్మణ: సంకల్ప శ్రాద్ధే, శ్రాద్ధ సంరక్షక శ్రీ మహావిష్ణుస్థానే అర్చనం నమ: ఇదమాసనము, సుఖాసనము (అంటూ (1) దర్భ, అక్షతలు వేయాలి). పుష్పార్థే ఇమే అక్షతా:। అయం కుశ: । అయం గంధ: । (కొంచెం అక్షతలు, (1) దర్భ తీసుకొని అరచేతి ద్వారా నీటితో వదులుతూ) సకలారాధనై స్వర్చితమస్తు అని అనాలి. కర్త, చేతిని కదుక్కొవాలి.

కర్త, పడమర ముఖంగాను: స్వాములు, తూర్పు ముఖంగాను ఉండాలి.

1) **ఉపవీతి**:-

విశ్వేదేవరల చతురస్ర మండలం పైన మొదటి స్వామి నిలబడాలి. పాదముల మీద దక్షిణం నుండి ఉత్తరానికి క్రింది మంత్రం చదువుతూ దర్భ తుడిచివేసి అక్షతలు చల్లాలి.

అస్మత్ పితు: ..... గోత్రస్య ..... శర్మణ: ప్రాతి సంవత్సరీక మృతాహాఖ్యాన్న సంకల్ప శ్రాద్ధే, పురూర వార్థక సాంజ్ఞీకానాం, విశ్వేషాం దేవానాంచ, స్వాగతం సుస్వాగతం. (తీర్థాన్ని స్వామి వారి చేతిలో ఉంచుతూ "స్వాగత మిదం పాద్యం" అనాలి. స్వామి "సుపాద్యం" అంటూ ఇంతకు మునుపు తనకు, ఇచ్చిన క్షణములను విడిచి పెట్టవలెను. "హస్తయో అర్ఘ్యం" (చేతికి తీర్థం ఇవ్వవలయును). పవిత్ర రహితం చేసి (పవిత్రాన్ని కుడి చెవిలో పెట్టుకుని లేదా వెనుకకు పెట్టుకొని) పాద ప్రక్షాళన చేస్తూ క్రింది మంత్రం పఠించవలయును.

మం॥ శంనోదేవీ రభీష్టయ ఆపోభవంతు పీతయే, శంయోరభి స్రవంతున: । ఆపద్వనధ్వాంత । సహస్ర భావన: । సమాహితార్థార్పణ కామధేనవ: । సమస్త తీర్థాంబు పవిత్ర మూర్తయే । పునంతుమాం । బ్రాహ్మణ పాద । పాంసవ: । విప్రోషు ధర్మనాత్ సత్యం । క్షీయంతే పాపనాశయ: । వందనాన్ । మంగళావాప్తి । అర్చనాత్ అచ్యుతం పదం ॥

శ్లో॥ నమో బ్రహ్మణ్య దేవాయ । గోబ్రాహ్మణ హితాయచ ।
జగద్ధితాయ కృష్ణాయ । గోవిందాయ నమో నమ: ॥

(పవిత్రం ధరించి క్రింది మంత్రం చదువుతూ స్వామివారి కాళ్ళ బొటన వ్రేళ్ళపై నెయ్యి రాసి బొటన వ్రేళ్ళ కింద చేయి ఉంచి తీర్థమును వదలి చేతిలో పడిన తీర్థాన్ని శిరస్సుపై చల్లుకోవాలి).

మం॥ శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవ స్సవితోత్పునా

త్వచ్ఛిద్రేణ, పవిత్రేణ వసో సూర్యస్య రశ్మిభి:

స్వామి, కర్త / కర్తల యొక్క భుజాలను తాకి తన హృదయమును స్పృశించుకొని దిగువ మంత్రమును చెప్పుకోవలయును.

మం॥ మయి మహో - మయి యశో - మయీంద్రియం వీర్యం ।

(2)<u>పాచీనావీతి</u>:-

రెండవ స్వామిని, వర్తులాకార మండలం పైకి ఆహ్వానించాలి. ఉత్తరం నుండి దక్షిణానికి స్వామి పాదములపై నుండి దర్భకర్రను తుడుస్తూ "స్వాగతం సుస్వాగతం", అనాలి. అస్య యజమానస్య పిత్ళు, పితామహా, ప్రపితామహానాం ..... గోత్రస్య (ముగ్గురిపేర్లు) శర్మణ: సంకల్ప శ్రాద్ధే వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న స్వరూపాణాం "స్వాగతం సుస్వాగతం" అంటూ, కర్త తీర్థాన్ని స్వామి వారి చేతిలో ఉంచుతూ "స్వాగత మిద పాద్యం ఇదం నమ:" అని అనాలి. స్వామి "సుపాద్యం" అంటూ ఇంతకు ముసుపు, స్వామికి, ఇచ్చిన క్షణములను వదలివేయవలెను. "హస్తయో అర్ఘ్యం" అనుచూ, స్వామి చేతికి తీర్థమిచ్చి, దిగువ మంత్రమును చదువుతూ, "పవిత్ర రహితముగా", పాద ప్రక్షాళన చేయవలయును.

మం॥ శంసోదేవి రభీష్టయ ఆపోభవంతు పీతయే శంయోరభి స్రవంతున:

ఆపద్ధన ధ్వాంత । సహస్ర భావన: । సమీహితార్థార్పణ కామధేనవ:

సమస్త తీర్థాంబు పవిత్ర మూర్తయే । పునంతుమాం । బ్రాహ్మణ పాద

పాంసవ: । విప్రౌఘ ధర్మనాత్ సత్యం । క్షీయంతే పాప నాశయ: । వందనాన్

మంగళావాప్తి । అర్చనాత్ అచ్యుతం పదం ॥

శ్లో॥ నమో బ్రహ్మణ్య దేవాయ । గో బ్రాహ్మణ హితాయచ ।

జగద్ధితాయ కృష్ణాయ । గోవిందాయ నమో నమ: ॥

<u>ఉపవీతి</u>:-పవిత్రం ధరించి, క్రింది మంత్రమును చదువుతూ కాళ్ళ బొటనవ్రేళ్ళపై నెయ్యి రాసి బొటనవ్రేళ్ళ కింద చేయి ఉంచి తీర్థమును వదలి చేతిలో పడిన తీర్థమును శిరస్సుపై చల్లుకోవాలి.

మం॥ శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవ స్సవితోత్పునా ।

త్వచ్ఛిద్రేణ, పవిత్రేణ వసో సూర్యస్య రశ్మిభి: ॥

స్వామి, కర్త / కర్తల యొక్క భుజాలను తాకి తన హృదయమును స్పృశించుకొని దిగువ మంత్రమును చెప్పుకోవలయును.

మం॥ "మయి మహో - మయి యశో - మయీంద్రియం వీర్యం" ॥

(3) మూడవ స్వామిని చతురస్ర మండలం పైకి ఆహ్వానించాలి. దక్షిణం నుండి ఉత్తరానికి పాదములపై నుండి దర్భను తుడుస్తూ అస్మత్ పితు: ..... గోత్రస్య ..... శర్మణ: శ్రాద్ధ సంరక్షక శ్రీ మహావిష్ణో "స్వాగతం సుస్వాగతం" అనాలి.

తీర్థాన్ని స్వామి వారి చేతిలో ఉంచుతూ "స్వాగత మిదం పాద్యం ఇదం నమ:" అని అనాలి. స్వామి "సుపాద్యం" అంటూ ఇంతకు మునుపు స్వామికి ఇచ్చిన క్షణములను వదలివేయవలెను. "హస్తయో అర్ఘ్యం" అనుచూ స్వామి చేతికి తీర్థమిచ్చి దిగువ మంత్రమును చదువుతూ పవిత్ర రహితముగా పాద ప్రక్షాళన చేయవలయును.

మం॥ శంనోదేవి రభిష్టయ ఆపోభవంతు పీతయే శంయోరభి స్రవంతున:
ఆపద్ధన ధ్వాంత । సహస్ర భావన: । సమిహితార్థార్పణ కామధేనవ:
సమస్త తీర్థంబు పవిత్ర మూర్తయే । పునంతుమాం । బ్రాహ్మణ పాద
సంసవ: । విప్రౌఘ ధర్మనాత్ సత్యం । క్షీయంతే పాపనాశయ: । వందనాన్
మంగళావాప్తి । అర్చనాత్ అచ్యుతం పదం ॥

శో॥ నమోస్త్వనంతాయ సహస్రమూర్తయే । సహస్ర పాదాక్షి శిరోరు బాహవే ।
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే । సహస్ర కోటీ యుగధారిణే నమ: ॥

శో॥ నమో బ్రహ్మణ్య దేవాయ । గో బ్రాహ్మణ హితాయచ ।
జగద్ధితాయ కృష్ణాయ । గోవిందాయ నమో నమ: ॥

పవిత్రం ధరించి క్రింది మంత్రమును చదువుతూ కాళ్ళ బొటనవ్రేళ్ళపై నెయ్యి రాసి బొటనవ్రేళ్ళ కింద చేయి ఉంచి తీర్థమును వదలి చేతిలో పడిన తీర్థమును శిరసుపై చల్లుకోవాలి.

మం॥ శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవ స్సవితోత్పునా ।
త్వచ్ఛిద్రేణ, పవిత్రేణ వసో సూర్యస్య రశ్మిభి: ॥
స్వామి కర్త / కర్తల యొక్క భుజాలను తాకి తన హృదయమును
స్పృశించుకొని దిగువ మంత్రమును చెప్పుకోవలయును.

మం॥ "మయి మహో - మయి యశో - మయీంద్రియం వీర్యం"॥

మూడాకుల విస్తరిని దానిలోని పదార్థములతో సహా రెండు మండలముల మధ్య భాగమున బోర్లించి, బరువుంచవలెను. తదుపరి కర్త పవిత్ర రహితముగా పాద ప్రక్షాళన చేసుకోవలయును. తిరిగి పవిత్రాన్ని ధరించి స్వాములకు ఆచమనానికి తీర్థమీయవలెను.

పరమార్చన:-

సాపాటు ఉంచు స్థలములో ద్వయ మంత్రముతో (శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే। శ్రీమతే నారాయణాయనమ: ॥) కలశతీర్థమును కూర్చతో చల్లి శుద్ధి చేయవలయును.

మొదటి స్వామిని (విశ్వేదేవరలు) తూర్పుముఖంగా, రెండవ స్వామిని (పితృస్థానం) ఉత్తరముఖంగా, మూడవ స్వామిని (విష్ణుస్థానం - సర్వోతోముఖ:) వీలును బట్టి కూర్చుండబెట్టవలయును. కర్త స్వయముగా విశ్వేదేవరల, విష్ణు తళియలలో, అపసవ్యముగా, పిత్రదేవతల తళియలలో, నేయి వేయవలయును.

విశ్వేదేవరల స్థానం, పితృస్థానం, తదుపరి విష్ణుస్థానములలో క్రమముగా సాదం (అన్నం), పాయసం, భక్ష్యాలు (గారెలు), కూరలు, పచ్చళ్ళు, చారు, పెరుగు, పండ్లు, రుచి (ఉప్పు), పచ్చిమిరపకాయలు, చివరగా పప్పు వడ్డించవలెను, తదుపరి కలశములోని తీర్థమును గ్రహించి (1), (3) స్వాములకు సవ్యముగా (2)వ స్వామికి అపసవ్యముగా మొదట శుద్ధికి తరువాత పరిషేచనముసకు స్వాములకు క్రమముగా ఈయవలయును.

పెరుమాళ్ళ తీర్థము మరియు శ్రీపాద తీర్థమును గ్రహించి మొదట పెరుమాళ్ళ తీర్థమును (3)సార్లు, తరువాత శ్రీపాద తీర్థమును (2)సార్లు ఇచ్చి ఆ తరువాత పెరుమాళ్ళ తీర్థమును (1)సారి స్వాములకు క్రమముగా ఇవ్వాలి. చివరగా ఇచ్చిన పెరుమాళ్ళ తీర్థమును స్వాములు పుచ్చుకోకుండా అలాగే పట్టుకొని ఉండాలి. ఇప్పుడు కర్త యజ్ఞోపవీతాన్ని దండవలె సరిచేసుకొని విశ్వేదేవరలు, పితృ స్థానముల మధ్యన ఈశాన్యాభిముఖంగా నిలబడి అంతక్రితం విడిగా తీసుకొన్న బియ్యం, నువ్వులు, దర్భలు, డబ్బులు, కలశంలో కొంచెం తీసిన తీర్థం అన్నీ కుడిచేతిలోనికి తీసుకొని క్రింది శ్లోకముతో పళ్ళెరములోనికి వదలవలెను.

శ్లో॥ ఏకో విష్ణు ర్మహద్భూతం పృథగ్భూతా న్యనేకశ: ।

త్రీన్ లోకాన్ వ్యాప్య భూతాత్మా భుంక్తే విశ్వభు గవ్యయ: ॥ ..... అనేన, పితృ యజ్ఞేన, శ్రీ వైష్ణవ భగవత్ భాగవతాచార్య తదీయారాధనేన, పితృస్వరూప, శ్రీ జనార్ధన, వాసుదేవ: ప్రియతాన్ నమమ: । తత్సత్ శ్రీ బ్రహ్మార్పణమస్తు । అమృతోపస్తరణ మసి స్వాహా । దేవా: అమృతమస్తు । దేవేభ్య: అమృతమస్తు ॥ విష్ణవే అమృతమస్తు ॥। అని కర్త అనాలి. స్వాములు చేతిలో ఉన్న తీర్థమును పుచ్చుకోవలయును. స్వాములు సాపాటుకు ఉపక్రమించవలయును.

1. ఓం ప్రాణాయ స్వాహా । 2. ఓం అపానాయ స్వాహా 3. ఓం వ్యానాయస్వాహా ।

4. ఓం ఉదానాయ స్వాహా । 5. ఓం సమానాయ స్వాహా ।

ఇప్పుడు కర్త ఈశాన్య దిశగా నుంచొని స్వాములకు నమస్కరిస్తూ పొయిహ పేదత్త, పేయాళ్వారుల మాదిరిగా ముగ్గురు స్వాములను సంపాదించుకున్నాము. కూరగాయలలో ఏమైనా లోపములున్నను మన్నించి, తృప్తిగా ఆరగించి మా పితృదేవతలను తృప్తి గావింపజేసి మాకు మంగళాశాసనములు కృప చేయగలరని కోరుచున్నాము అని సాష్టాంగ దండ ప్రణామములు ఆచరింపవలయును.

తదుపరి స్వాముల సాపాటు అనంతరం వారిని క్రమపద్ధతిలో తూర్పు ముఖంగా కూర్చుండ బెట్టి దక్షిణ, తాంబూలాదులతో సత్కరించి, స్వాముల ఆశీస్సులు పొందవలయును.

కర్త మొదలగు వారు తీర్థములను స్వీకరించి, తదుపరి స్వాములు సాపాటు చేసిన విస్తర్లు, వాటిలో మిగిలిన పదార్థములను, భూస్థాపితం చేయుట గాని, ఆవుకు పెట్టుట కాని లేదా జలనిమజ్జనం గాని చేయవలెను.

కూర్చను విడదీసి, పవిత్రమును విడదీసి ఆ దర్భలను మరియు పాద ప్రక్షాళన చేసిన చోట ఉన్న దర్భలు మున్నగువాటిని, ఈశాన్య మఖముగా, కర్త వదలిన దర్భ, తిలలు, బియ్యం మున్నగు వాటిని (నాణెములను శుభ్రపరచి స్వాములకు దక్షిణతో పాటుగా ఇవ్వాలి) సమీకరించి చెట్టు మొదట్లో చేయవలెను.

..... స్వస్తి .....

[illegible]